జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
11 శుక్రవారం, సెప్టెంబర్ 2026 పేజీలు:14










14లో

## వినాయక ఉత్సవాల్లో అప్రమత్తంగా ఉండాలి

- పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి.. జిల్లా ఎస్పీ జానకి




02లో

- శ్రావణమాసం నుంచే ప్రత్యేక నేతకు శ్రీకారం..
- 400 ఏళ్లకు పైగా కొనసాగుతున్న సంప్రదాయం
- నామాల మగ్గంపై 41 రోజుల పాటు నియమ నిష్ఠలతో జోడు పంచల తయారీ..
- బ్రహ్మోత్సవాల తొలిరోజున శ్రీవారి మూలవిరాట్‌కు అలంకరణ

# ఏడు కొండల వెంకన్నకు గద్వాల చేనేత భక్తి కానుక

మొదటిపేజీ తరువాయి

**గద్వాల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంటే దేశవ్యాప్తంగా భక్తుల దృష్టి తిరుమల వైపు మళ్లుతుంది.అయితే ఈ మహోత్సవాలకు గద్వాల చేనేత కళకు కూడా విడదీయరాని అనుబంధం ఉంది.గద్వాల సంస్థాన కాలం నుంచి తరతరాలుగా శ్రీవారికి సమర్పిస్తున్న ఏరువాడ జోడు పంచలు ఈ భక్తి, చేనేత సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తున్నాయి.సుమారు 400 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ సంప్రదాయం నేటికీ కొనసాగుతుండటం గద్వాల చేనేత రంగానికే కాకుండా సంస్థాన సాంస్కృతిక వారసత్వానికి కూడా గర్వకారణంగా భావిస్తున్నారు.గద్వాల సంస్థానాధీశుల కాలంలో ఇష్టదైవమైన శ్రీవేంకటేశ్వర స్వామివారికి జోడు పంచలు సమర్పించే ఆచారం ప్రారంభమైనట్లు చారిత్రక కథనాలు పేర్కొంటున్నాయి.అనంతరం సంస్థాన వారసులు ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు.

## ఏరువాడ జోడు పంచలు.. ప్రత్యేకత ఏమిటి?

గద్వాల ప్రాంతంలో ప్రత్యేక పద్ధతిలో నేసే ఈ జోడు పంచలు కాలక్రమంలో 'గద్వాల ఏరువాడ జోడు పంచలు'గా ప్రసిద్ధి పొందాయి.ఇవి సాధారణ వస్త్రాలు కావు.తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మూలవిరాట్‌కు అలంకరించే పవిత్ర వస్త్రాలు కావడం వీటి ప్రత్యేకత.ప్రచురిత వివరాల ప్రకారం బ్రహ్మోత్సవాల తొలిరోజున శ్రీవారి మూలమూర్తికి ఈ పంచలను అలంకరిస్తారు.అనంతరం ఏడాది పొడవునా శ్రీవారి సేవలో కొనసాగుతాయి.ఈ కారణంగానే గద్వాల నేత కార్మికులు తవ చేతులతో నేసిన వస్త్రం శ్రీవారి మూలవిరాట్ సేవకు ఉపయోగపడటాన్ని తమకు దక్కిన గొప్ప అదృష్టంగా భావిస్తారు.

## శ్రావణంలో మొదలయ్యే పవిత్ర నేత

ప్రతి ఏడాది శ్రావణమాసం ప్రారంభం నుంచే జోడు పంచల తయారీకి శ్రీకారం చుడతారు.సాధారణ చేనేతకు భిన్నంగా ప్రత్యేకమైన నామాల మగ్గంపై ఈ వస్త్రాలను తయారు చేస్తారు.ముగ్గురు నేత కార్మికులు సమన్వయంతో ఒకేసారి నేత నేయగా, మరికొందరు వారికి సహకరిస్తారు.ఈ ప్రక్రియలో అనుభవం,ఓర్పు,ఏకాగ్రత,పరస్పర సమన్వయం అత్యంత కీలకం.ఒక్కరి చేతిలో చిన్న పొరపాటు జరిగినా మొత్తం నేతపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది.అందుకే ప్రతి దశలోనూ అత్యంత జాగ్రత్త పాటిస్తారు.

## 41 రోజుల పాటు.. నియమ నిష్ఠలతో

శ్రీవారికి సమర్పించే వస్త్రమనే పవిత్ర భావనతో సుమారు 41 రోజుల పాటు జోడు పంచల నేత కొనసాగుతుంది.నేత కార్మికులు భక్తిశ్రద్ధలతో మగ్గం వద్ద కూర్చొని గోవింద నామస్మరణ చేస్తూ వస్త్రాన్ని రూపొందిస్తారు.ఈ సంప్రదాయంలో వస్త్రం నేయడం కేవలం వృత్తి కాదు.శ్రీవారికి చేసే సేవగా భావిస్తారు.గతంలో నేత కార్మికులు ప్రత్యేక నియమాలను పాటిస్తూ ఈ వస్త్రాలను తయారు చేసేవారని కూడా పలు కథనాల్లో ప్రస్తావన ఉంది.

## 11 గజాల పొడవు.. ప్రత్యేక అంచులు

ప్రచురిత వివరాల ప్రకారం ఏరువాడ జోడు పంచలు సుమారు 11 గజాల పొడవుతో తయారవుతాయి.వీటి ప్రత్యేకత కేవలం పొడవులోనే కాదు.సంప్రదాయబద్ధమైన అంచులు,ప్రత్యేక నేత విధానం,నామాల మగ్గంపై ముగ్గురు కలిసి నేసే నైపుణ్యం వీటికి ప్రత్యేక గుర్తింపును తెచ్చాయి.గద్వాల చేనేతలో ప్రసిద్ధి చెందిన కోటకొమ్మ అంచులు ఈ పంచలకు మరింత అందాన్ని, ప్రత్యేకతను తీసుకువస్తాయి.నూలు--పట్టు కలయికతో సంప్రదాయ పద్ధతిలో తయారయ్యే ఈ వస్త్రంలో ప్రతి దారం ఒక నిర్దిష్ట క్రమంలో సాగాల్సి ఉంటుంది.

## మగ్గం కాదు.. భక్తి వేదిక

ఏరువాడ జోడు పంచలను నేసే నేత కార్మికులకు మగ్గం కేవలం ఉపాధి సాధనం కాదు. ఆ 41 రోజులపాటు అది ఒక పవిత్ర సేవా వేదికగా మారుతుంది.మగ్గంపై ప్రతి దారాన్ని జాగ్రత్తగా అమర్చుతూ గోవింద నామస్మరణతో నేత కొనసాగిస్తారు.రోజులు గడిచేకొద్దీ తెల్లని వస్త్రం రూపుదిద్దుకుంటుంది.చివరకు అది గద్వాల చేనేత కళకు ప్రతిరూపంగా, శ్రీవారి సేవకు అంకితమయ్యే పవిత్ర వస్త్రంగా మారుతుంది.ముగ్గురు నేత కార్మికుల చేతులు ఒకేసారి కదలడం,వారి మధ్య ఉండే సమన్వయం,దారాల అమరికలో చూపించే నైపుణ్యం..గద్వాల చేనేత కళాకారుల ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తుంది.

## సంస్థానం లేకపోయినా.. సంప్రదాయం కొనసాగుతోంది

గద్వాల సంస్థానం కాలగర్భంలో కలిసిపోయినా,శ్రీవారికి జోడు పంచలు సమర్పించే సంప్రదాయం మాత్రం కొనసాగుతోంది.రాజవంశ వారసత్వం,గద్వాల చేనేత నైపుణ్యం, శ్రీవారి భక్తి---ఈ మూడు అంశాల సమ్మేళనంగా ఏరువాడ జోడు పంచలు నిలుస్తున్నాయి.బ్రహ్మోత్సవాల సందర్భంగా పాత పంచలను తొలగించి శేషవస్త్రంగా గద్వాల ఆలయానికి అందించే సంప్రదాయం కూడా ఉందని ప్రచురిత కథనాలు పేర్కొంటున్నాయి.

## గద్వాల చేనేతకు అరుదైన గౌరవం

గద్వాల పట్టుచీరలకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన చేనేత నైపుణ్యానికి ఏరువాడ జోడు పంచలు మరో ప్రత్యేక ప్రతీక.వందల ఏళ్లుగా ఒక సంప్రదాయాన్ని నిలబెట్టుకోవడం అంటే కేవలం ఒక ఆచారాన్ని కొనసాగించడం మాత్రమే కాదు.దానికి అవసరమైన చేనేత నైపుణ్యాన్ని తరతరాలకు అందించడం కూడా.కాలం మారినా మగ్గం మారలేదు.తరాలు మారినా భక్తి తగ్గలేదు.శ్రీవారికి సమర్పించే పవిత్ర వస్త్రంపై గద్వాల నేత కార్మికుల గౌరవం కూడా చెక్కుచెదరలేదు.

## గద్వాల మగ్గం నుంచి.. తిరుమల మూలవిరాట్ సేవ వరకు

ఏరువాడ జోడు పంచలు కేవలం రెండు పంచలు కావు.అవి గద్వాల సంస్థాన చరిత్రకు గుర్తు.చేనేత కార్మికుల కళానైపుణ్యానికి నిదర్శనం.తరతరాల భక్తి సంప్రదాయానికి ప్రతీక.శ్రీవారి సేవకు గద్వాల సమర్పించే అపురూపమైన కానుక.శ్రావణమాసంలో గద్వాల మగ్గం వద్ద ప్రారంభమయ్యే ఈ పవిత్ర ప్రయాణం బ్రహ్మోత్సవాల వేళ తిరుమల శ్రీవారి మూలవిరాట్ అలంకరణతో పరిపూర్ణమవుతుంది.ఈ అరుదైన సంప్రదాయం భవిష్యత్ తరాలకు అందేలా సంరక్షించడం అంటే గద్వాల చేనేత వారసత్వాన్ని కాపాడటమే కాదు.భారతీయ దేవాలయ సంస్కృతి,చేనేత కళ,రాజవంశ వారసత్వం, భక్తి సంప్రదాయాల సమ్మేళనంగా నిలిచిన ఒక విలువైన సాంస్కృతిక అధ్యాయాన్ని కాపాడటమే.

# దళితులు నడిచిన రహదారికి 'శుద్ధి'.. చర్యలు తీసుకోవాలి

## ఎర్రవెల్లి ఘటనపై పోలీసులకు టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ ఫిర్యాదు

**మాగనూర్, సెప్టెంబర్10(ప్రజా జ్యోతి)**

ఎర్రవెల్లిలో దళితులు నడిచిన ప్రజా రహదారిని "మైలైంది, అపవిత్రమైంది" అంటూ పసుపు నీటితో శుద్ధి చేసినట్లు వచ్చిన ఆరోపణలపై టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సెప్టెంబర్ 7న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్ వైపు దళితులు శాంతియుతంగా నిరసన నిర్వహించిన అనంతరం ఈ ఘటన జరిగినట్లు వీడియోలు, ఫొటోలు, సోషల్ మీడియా పోస్టుల ద్వారా తమ దృష్టికి వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.దళితులు నడిచిన ప్రాంతాన్ని అపవిత్రంగా భావించి శుద్ధి చేయడం నిజమైతే, అది కుల వివక్ష, అంటరానితనానికి సంబంధించిన తీవ్రమైన చర్యగా పరిగణించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ఘటన దళితుల ఆత్మగౌరవాన్ని అవమానించేలా ఉందని పేర్కొంటూ, శుద్ధీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ గుర్తించాలని డిమాండ్ చేశారు.వీడియోలు, ఫొటోలు, సోషల్ మీడియా పోస్టులు, సీసీటీవీ ఫుటేజ్ వంటి ఆధారాలను సేకరించి, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేయాలని కోరారు. దర్యాప్తులో ఆరోపణలు నిజమని తేలితే ౌాజ/ౌా (గ్రాతీవజవత్‌ఱశీఅ శీట ాౌతీశీఎఱఱవం) ాాష్, ౌాతీశీవష్‌ఱశీఅ శీట జఱఅజఱఅశ్రీ =ఱస్త్రష్ట్రం-ాాష్, దీచీా తదితర వర్తించే చట్టాల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.




# ఇన్‌స్పైర్ అవార్డ్స్‌కు 15లోగా నామినేషన్లు

- ప్రతి పాఠశాల నుంచి ఐదు నామినేషన్లు తప్పనిసరి..
- నమోదు చేయని పాఠశాలలపై చర్యలు తప్పవు.. డీఈఓ విజయకుమారి

**మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**



ఇన్‌స్పైర్ అవార్డ్స్ 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థుల ఆన్‌లైన్ నామినేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయకుమారి సూచించారు. నామినేషన్ల నమోదుకు సెప్టెంబర్ 15 చివరి తేదీగా నిర్ణయించినందున జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆమె ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని ప్రతి పాఠశాల నుంచి ఐదు నామినేషన్లు తప్పనిసరిగా నమోదు చేయాలని డీఈఓ స్పష్టం చేశారు. నామినేషన్లు నమోదు చేయని పాఠశాలలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ అవార్డులకు నామినేషన్లు నమోదు చేసుకోవచ్చు. నామినేషన్ ప్రక్రియ కోసం విద్యార్థి బ్యాంకు ఖాతా పాస్‌బుక్ (ఐ ఎఫెస్సీ కోడ్‌తో), ప్రాజెక్టుకు సంబంధించిన రైట్‌అప్, ఆధార్ కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్, విద్యార్థి ఫొటో తదితర వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలి. అయితే ఆన్‌లైన్‌లో విద్యార్థి ఫొటో, ప్రాజెక్ట్ రైట్‌అప్ మాత్రమే అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని విద్యాశాఖ తెలిపింది.పాఠశాల మెయిల్ ఐడీ పనిచేయని పక్షంలో జిల్లా లాగిన్ ద్వారా మెయిల్ ఐడీని మార్చుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇన్‌స్పైర్ అవార్డ్స్ వెబ్‌సైట్‌లో పాఠశాల నమోదు లేకుంటే కొత్తగా పాఠశాల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.నామినేషన్ల కోసం షషష.ఱఅంజూఱతీఘఝతీఎం-ఎర్.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌ను వినియోగించాలని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి ఎం.డి. శంశీర్ --9177790051ను సంప్రదించాలని సూచించారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

## - అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయం

## - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్





**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని..పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....., చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన.మహనీయురాలని, అన్యాయం, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆమె ప్రదర్శించిన తెగువ, పోరాట పటిమ, ఆత్మవిశ్వాసం సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ అన్నారు.సమాజంలో వెనుకబడిన, అణగారిన వర్గాలకు సామాజిక గౌరవం, సమాన హక్కులు, అభివృద్ధి అవకాశాలు కల్పించడంలో చాకలి ఐలమ్మ వంటి మహనీయుల పోరాటాలు కీలక పాత్ర పోషించాయని కలెక్టర్ తెలిపారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలోని ప్రతి ఒక్కరూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని సూచించారు.చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర, ఆమె పోరాటం, సమాజం పట్ల ఆమెకున్న నిబద్ధతను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఆమె చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, పట్టుదల నేటి తరానికి మార్గదర్శకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.ప్రభుత్వం బీసీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత వంటి రంగాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటయ్య, బీసీ సంక్షేమ సహాయ అధికారి శ్రీరాములు ,సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

# వీరనారి... చాకలి ఐలమ్మ

## - మహిళలు చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి - ఎమ్మెల్యే వంశీకృష్ణ

## - భూస్వాముల గుండెల్లో గుబులు పుట్టించిన చాకలి ఐలమ్మ

## - బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పోకల మనోహర్

## - ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిది)**

సమాజంలో మహిళలు చాకలి ఐలమ్మ, వీరవనితను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పష్టం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట బస్టాండ్ ముందర ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ, బి ఆర్ఎస్ నాయకులు పోకల మనోహ ర్ ముఖ్య అతిథులుగా హాజరై, చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్క మహిళ చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకొని, జీవనం కొనసాగించాలని ఆయన వ్యాఖ్యానించారు. చాకలి ఐలమ్మ భూమి విముక్తి కొరకు భూస్వాముల దారులపై పోరాటం కొనసాగించిన వీరనారి అని వర్ధంతి సందర్భంగా కొనియాడారు. అదేవిధంగా సీనియర్ నాయకులు పోకల మనోహర్ మాట్లాడుతూ భూస్వాముల పెత్తందారులపై విరోచిత పోరాటాలు కొనసాగిస్తూ, భూస్వాముల గుండెల్లో రైళ్లు పరిగించే విధంగా పోరాటాలు, తమ కుటుంబాల ప్రాణాల సైతం అర్పించిన ఐలమ్మ అని పేర్కొన్నారు. అదేవిధంగా రెండోవార్డ్ మాజీ తాజా కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ పోరాటాలను ప్రతి రజక మహిళలు ఆదర్శంగా తీసుకొని సమాజంలో అన్ని రంగాల్లో ముందుండే విధంగా పోరాటాలు కొనసాగించాలని సుంకరి నిర్మల బాలరాజ్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని రాజకీయాలకు రావడం జరిగిందని సుంకరి నిర్మల బాలరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, టిఆర్ఎస్ శ్రేణులు, రజక సంఘం నాయకులు మహేష్, లింగం, అశోక్, యేసు తదితరులు పాల్గొన్నారు

# నల్లకుంటలో కుక్కల బెడద.. ప్రజల ప్రాణాలకు రక్షణేది?

### - కుక్కల దాడిలో కార్పెంటర్‌కు తీవ్ర గాయాలు

### - చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ డిమాండ్

**గద్వాల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



గద్వాల పట్టణంలోని 21వ,వార్డు నల్లకుంట ప్రాంతంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోందని,కుక్కల దాడులతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని 21వ,వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల నల్లకుంటలో కార్పెంటర్ వీరన్నచారి బైక్‌పై వెళ్తుండగా కుక్కల గుంపు వెంబడించి బైక్‌పై దాడి చేయడంతో అదుపుతప్పి కిందపడిపోయారు.ఈ ఘటనలో ఆయన భుజం ఎముక విరగడంతో పాటు ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి.గతంలోనూ కుక్కల దాడుల కారణంగా పలువురు బాటసారులు గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని కౌన్సిలర్ తెలిపారు.గత మూడు నెలలుగా జరుగుతున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో ప్రతి సమావేశంలోనూ వీధి కుక్కల సమస్యను అధికారుల దృష్టికి తీసుకువస్తున్నప్పటికీ, సమస్య పరిష్కారానికి మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.కుక్కలకు కుటుంబ నియంత్రణ (స్టెరిలైజేషన్) ఆపరేషన్లు చేసి తిరిగి వదిలేస్తున్నామని అధికారులు చెబుతున్నారని,నల్లకుంటలోనే కుక్కలకు ఆపరేషన్లు నిర్వహించే కేంద్రం ఉందని తెలిపారు.అయితే ఆపరేషన్లు చేసిన కుక్కలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా నల్లకుంటలోనే,జనావాసాల మధ్య వదిలేస్తున్నారని ఆరోపించారు.ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని అన్నారు.“కుక్కలకు రక్షణ కల్పిస్తున్న అధికారులు ప్రజల రక్షణను మాత్రం పట్టించుకోవడం లేదు.ప్రజాప్రతినిధులుగా ప్రజలను కుక్కల దాడుల నుంచి కాపాడలేని పరిస్థితి ఏర్పడటం బాధాకరం”అని కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు.నల్లకుంటలో కుక్కల సమస్య తీవ్రంగా ఉందని,రాత్రివేళల్లో బైక్‌పై వెళ్లే వారు,కాలినడకన వెళ్లే వారు భయాందోళనలకు గురవుతున్నారని 21వ, వార్డు ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు,మున్సిపల్ కమిషనర్ మరియు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నల్లకుంటలోని వీధి కుక్కల సమస్యను పరిష్కరించాలని,ప్రజలకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.“సమస్య తీవ్రతను అధికారులు స్వయంగా తెలుసుకోవాలంటే రాత్రివేళ నల్లకుంటకు వచ్చి పరిస్థితిని పరిశీలించాలి.ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అప్పుడైనా అర్థమవుతాయి”అని కౌన్సిలర్ పేర్కొన్నారు.నల్లకుంట ప్రజలను వీధి కుక్కల బెడద నుంచి కాపాడేందుకు మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.



# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తాం

### - తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలిప్రభుత్వం

### - మండల కార్యదర్శి ఎం శంకర్ నాయక్.

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న, ఇచ్చిన హామీని అమలు చేసే దాంట్లో నిర్లక్ష్యం చేస్తుందని హామీల అమలు కోసం, తెలంగాణ సాయుధ పోరాటంలో పది లక్షల భూములు పంపిణీ చేసిన ఐలమ్మ స్ఫూర్తితో ప్రభుత్వ హక్కులకై, సాధించుకొనుటకు పోరాటం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి శంకర్ నాయక్ అన్నారు. గురువారం బల్మూరు మండల కేంద్రంలో సాకలి ఐలమ్మ 41 వ వర్ధంతిని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మాట్లాడుతూ నైజాం తొత్తు మధ్యయుగాల భూస్వామ్య వ్యవస్థ ప్రతినిధి నరరూప రాక్షసుడైన విష్ణురు దేశ్ముఖను ఎదిరించి మట్టి మనిషి చాకలి ఐలమ్మ నీ కాళ్లు మొగత ద్వారా నీ భాంచంద్ దొర అన్న తెలంగాణ రైతు కూలి బిడ్డల ఆ దొరలకు వ్యతిరేకంగా బూతు పలు వడిసెలు తుపాకులతో తిరుగుబాటు చేసి, భూమిలేని నిరుపేదలకు 12 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేసిన పోరాటంలో కీలకపాత్ర ఐలమ్మ పోషించారని గుర్తు చేశారు. ప్రభుత్వాలు మారుతున్న పేద ప్రజల బతుకులు మారడం లేదని ఇంకా భూమిలేని నిరుపేదలకు భూమి పంపిణీ చేసే దాంట్లో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని భూమి పంపిణీ చేయాలని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు లేని వారికి అందరికీ దక్కాలని, ప్రజా సమస్యల పరిష్కారాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బల్మూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న సమస్యల పైన ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఎండి లాల్ మహ్మద్, కృష్ణయ్య ఆంజనేయులు భారిమం విష్ణు బాలరాజు బేబి బేగం గౌరీ లక్ష్మణ్ మాసయ్య తదితరులు ఉన్నారు.



# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి పోలీస్

### - ప్రాసిక్యూషన్ సమన్వయంతో పనిచేయాలి:ఎస్పీ టి.శ్రీనివాసరావు - నాణ్యమైన దర్యాప్తు.. పటిష్ట ప్రాసిక్యూషన్.. నేరస్తులకు శిక్షే లక్ష్యం

**గద్వాల,సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ (పై ఆర్ సి) సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కే.శంకర్,గద్వాల డీఎస్పీ వై.మొగిలయ్య,సీఐలు,పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ్ కుమార్,ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. శ్రీనివాస్ రెడ్డి,సంబంధిత లైజన్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని ముఖ్యమైన,పెండింగ్‌లో ఉన్న,కోర్టు విచారణలో కొనసాగుతున్న కేసుల పురోగతిని కేసుల వారీగా సమీక్షించారు.దర్యాప్తులో సేకరించిన సాక్ష్యాధారాలు,చార్జిషీట్ల దాఖలు, సాక్షుల హాజరు,కోర్టు విచారణ సందర్భంగా ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు.ప్రతి కేసులో ఎలాంటి లోపాలకు తావులేకుండా నాణ్యమైన దర్యాప్తు చేపట్టి,పటిష్టమైన సాక్ష్యాధారాలను సేకరించాలని అధికారులకు ఎస్పీ సూచించారు.దర్యాప్తు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేస్తూ కేసులను కోర్టులో సమర్థవంతంగా నిరూపించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ముఖ్యమైన కేసుల్లో సాక్షులు,కీలక పత్రాలు,శాస్త్రీయ,సాంకేతిక ఆధారాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ, “నాణ్యమైన దర్యాప్తే పటిష్టమైన ప్రాసిక్యూషన్‌కు పునాది.ప్రతి కేసును బాధ్యతతో పర్యవేక్షించి,నేరస్తులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా కృషి చేయాలి”అని అన్నారు.బాధితులకు సత్వర న్యాయం అందించడంతో పాటు పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించి,కన్విక్షన్ రేట్‌ను మరింత పెంచేలా పోలీసు అధికారులు,ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు.

# వినాయక ఉత్సవాల వద్ద డీజీలు వాడితే చర్యలు తప్పవు నర్వ ఎస్సై పబ్బతి రమేష్

**నర్వ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి**



వినాయక ఉత్సవాల వద్ద డీజేలు వాడితే చర్యలు తప్పవు అని నర్వ ఎస్సై పబ్బతి రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు, నర్వ మండల పరిధిలోని ప్రజలకు మరియు వినాయక మండపాల నిర్వాహకులకు తెలియజేయునది ఏమనగా రాబోయే గణేష్ చతుర్థి ఉత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను మండలంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, ప్రశాంతమైన మరియు భక్తిపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని కోరుతున్నాను.ముఖ్య గమనిక: డీజే ల వాడకం పూర్తిగా నిషేధం శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజల సౌకర్యార్థం ఉత్సవాల్లో డీజేల వాడకంపై క్రింది నిబంధనలు విధించడమైనది:డీజేలపై నిషేధం: వినాయక మండపాల వద్ద గానీ, నిమజ్జన శోభాయాత్రలో గానీ ఎలాంటి డీజే , సౌండ్ సిస్టమ్స్ ఉపయోగించడానికి వీల్లేదు.మైక్ సెట్ల వాడకం: కేవలం అనుమతించబడిన శబ్ద పరిమితి లోపు మాత్రమే సాధారణ మైక్ సెట్లను ఉపయోగించాలి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రాత్రి వేళల్లో నిబంధనలు పాటించాలి.కఠిన చర్యలు: నిబంధనలను ఉల్లంఘించి డీజేలను ఏర్పాటు చేస్తే నిర్వాహకులతో పాటు, డీజేలు సరఫరా చేసిన యజమానులపై కూడా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి.గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేయడానికి మండల ప్రజలు, యువకులు మరియు కమిటీ నిర్వాహకులు పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించవలసిందిగా ఎస్సై తెలిపారు

# మహబూబ్‌నగర్ డీఎఫ్ఓగా మందాడి నవీన్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

మహబూబ్‌నగర్ జిల్లా నూతన జిల్లా అటవీ అధికారి (డి ఎఫ్ ఓ)గా మందాడి నవీన్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం గురువారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో అటవీ సంరక్షణ, పచ్చదనం పెంపు, వన్యప్రాణుల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. యూపీఎస్సీ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ 2019 బ్యాచ్‌కు చెందిన నవీన్‌రెడ్డి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారు. గతంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో విధులు నిర్వహించిన సమయంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వన్యప్రాణులకు తాగునీటి కొరత ఏర్పడకుండా అటవీ ప్రాంతాల్లో సోలార్ బోర్లను ఏర్పాటు చేయడంతో పాటు వాటి ద్వారా సాసర్ పిట్స్ (నీటి తొట్టెలు) ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపారు. అనంతరం వనపర్తి, జోగులాంబ గద్వాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో జిల్లా అటవీ అధికారిగా పనిచేసిన ఆయన అటవీ సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణలో పలు కీలక చర్యలు చేపట్టారు.మహబూబ్‌నగర్ డీఎఫ్ఓగా బాధ్యతలు చేపట్టిన వెంటనే అటవీ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో అటవీ సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, శాఖ ప్రాధాన్యతలను అధికారులకు వివరించారు. అటవీ భూముల ఆక్రమణలు, అక్రమ చెట్ల నరికివేతను ఏమాత్రం ఉపేక్షించబోమని నవీన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఫీల్డ్ స్థాయిలో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయడంతో పాటు అటవీ ప్రాంతాల పరిరక్షణకు కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచేందుకు విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.



# భూముల రి సర్వే ను క్షేత్రస్థాయిలో పరిశీలన

- అమ్రాబాద్ మండలం మాచారం గ్రామాన్ని సందర్శించిన
- అడిషనల్ కలెక్టర్ ఎండి ఖలీల్ పాషా

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

అమ్రాబాద్ మండలంలో నిర్వహిస్తున్న భూముల రి సర్వే వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి గురువారం ఉదయం అడిషనల్ కలెక్టర్ ఎండి ఖలీల్ పాషా మాచారం గ్రామాన్ని సందర్శించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్లాష కలెక్టర్ ఎండి ఖలీల్ పాషా మాట్లాడుతూ.. భూముల రి సర్వే పనులను సొర తగతినా పూర్తి చేసి నివేదికను పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి కోరే రేణయ్య సర్పంచ్ పుష్ప ఉప సర్పంచ్ అనిత సింగల్ విండో డైరెక్టర్ జగన్ జి పి ఓ బాలస్వామి వీడివో పద్మ రామాంజనేయులు రాజలింగం జైపాల్ బాలకిష్టయ్య ముత్యాలు తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్రవ్యాప్తంగా రైతు నమోదు ప్రత్యేక కార్యక్రమం పూర్తి చేసుకోవాలి

## నర్వ వ్యవ సాయి ఏ ఈ ఓ సింధుజ

**నర్వ సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండలం జంగారెడ్డి పల్లి గ్రామంలో గురువారం జరిగిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతు నమోదు కార్యక్రమం జరిగింది .ఇందులో భాగంగా నర్వ మండలం ,యాంకీ గ్రామం నికి రావడం జరిగింది. రైతు నమోదు చేయడం జరిగింది.ఇంతకుముందు చేసుకున్న వాళ్ల కాకుండా ఇంకా పెండింగ్ లిస్ట్ లో ఉన్న రైతుల పేర్లు చెప్పడం జరిగింది.నర్వ గ్రామం మొత్తం రైతుల సంఖ్య 1048, ఇంకా చేసుకోలేని వాళ్ళ రైతుల సంఖ్య 186.రైతులకు ప్రభుత్వం అందించే ప్రతి పథకానికి రైతు నమోదు ప్రామాణికమని, ఎరువుల సబ్సిడీ, ఎరువులు బుకింగ్,రైతు భరోసా, పీఎం కిసాన్, పంట నష్టపరిహారం, పంటల బీమా పొందాలంటే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఉండాలని తెలిపారు.కావున గ్రామంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏఈఓ . సింధూజ,గ్రామ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

# బ్రహ్మోస్ భూసేకరణపై రైతులతో కలెక్టర్ చర్చలు

## - రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యం.. మెరుగైన పరిహారంపై పరిశీలన

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ప్రతిష్టాత్మక బ్రహ్మోస్ క్షిపణి తయారీ పరిశ్రమ ఏర్పాటుతో జిల్లాలో పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి అవకాశాలు ఉన్నప్పటికీ.. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయే రైతుల ప్రయోజనాలను కాపాడుతూ భూసేకరణ చేపడతామని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. చట్టపరమైన నిబంధనలకు లోబడి రైతులకు సాధ్యమైనంత మెరుగైన పరిహారం అందించే అంశాన్ని పరిశీలిస్తామని స్పష్టం చేశారు. దేవరకద్ర మండలం బస్వాయిపల్లి గ్రామంలో బ్రహ్మోస్ ప్రాజెక్టు కోసం చేపట్టనున్న భూసేకరణపై గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన నెగోసియేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ రైతులు, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులతో చర్చించారు. భూముల ప్రస్తుత మార్కెట్ విలువ, పరిహారం, భూములు కోల్పోయే రైతుల జీవనోపాధి, భవిష్యత్ ప్రయోజనాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. 'మీ భూములకు ఎంత పరిహారం ఆశిస్తున్నారు? మీ అభిప్రాయాలు, అభ్యంతరాలను స్పష్టంగా తెలియజేయండి' అంటూ కలెక్టర్ రైతులను కోరారు. ప్రస్తుత మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకుని మెరుగైన పరిహారం ఇవ్వాలని రైతులు కోరారు. భూమికి బదులుగా భూమి కేటాయించడంతో పాటు, భూములు కోల్పోయిన తర్వాత జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**చిన్న, సన్నకారు రైతులకు భరోసా కల్పించాలి:**

బస్వాయిపల్లి సర్పంచ్ శివకుమార్ మాట్లాడుతూ బ్రహ్మోస్ వంటి ప్రతిష్టాత్మక పరిశ్రమ జిల్లాకు రావడం గర్వకారణమన్నారు. అయితే గ్రామంలో అధికంగా ఒకటి నుంచి మూడు ఎకరాల భూమి కలిగిన చిన్న, సన్నకారు రైతులే ఉన్నారని తెలిపారు. వ్యవసాయం, పాడి పరిశ్రమపై ఆధారపడిన రైతులు భూములు కోల్పోతే వారి జీవనోపాధిపై ప్రభావం పడుతుందని, భూమికి బదులుగా భూమి, అదనపు పరిహారం అందించి భరోసా కల్పించాలని కోరారు.

**అభివృద్ధితో పాటు రైతుల ప్రయోజనాలు:**

బ్రహ్మోస్ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు ఉపాధి, ఆర్థిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. అయితే రైతుల ప్రయోజనాలను విస్మరించకుండా ప్రాజెక్టు అభివృద్ధి, రైతుల సంక్షేమం మధ్య సమతుల్యత పాటిస్తామని చెప్పారు. భూసేకరణ చట్టంలోని నిబంధనలు, రిజిస్ట్రేషన్ విలువలు, భూముల మార్కెట్ విలువలు, పరస్పర సమ్మతి ద్వారా లభించే పరిహారం తదితర అంశాలను రైతులకు వివరించారు. ప్రాథమిక దశలోనే చర్చలు జరుగుతున్నాయని, అందుబాటులో ఉన్న డేటా, చట్టపరమైన నిబంధనలు, మార్కెట్ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం తదుపరి వివరాలను వెల్లడిస్తామని తెలిపారు.

**సర్వే వివరాలపై క్షుణ్ణంగా పరిశీలన:**

భూసేకరణ సర్వేలో భూమి విస్తీర్ణం, సర్వే నంబర్లు, పట్టా భూములు, కబ్జా వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సర్వే వివరాలపై రైతులకు అభ్యంతరాలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. రైతులు, ప్రజాప్రతినిధులు గ్రామస్థాయిలో మరోసారి సమావేశమై భూముల






ప్రస్తుత ధరలు, వాస్తవ పరిస్థితులు, రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని ఆచరణాత్మక ప్రతిపాదనలతో ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా, న్యాయబద్ధంగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

# విమోచన స్ఫూర్తిని చాటుదాం!

- సెప్టెంబరు 17ను ఘనంగా నిర్వహించాలి..అమరవీరుల త్యాగాలను స్మరించాలి
- 'సేవా సంకల్ప అభియాన్'లో ప్రజలంతా భాగస్వాములు కావాలి
- ూ×= నోటీసులపై ఓటర్లు వెంటనే స్పందించాలి: బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్‌గౌడ్




**వనపర్తి, సెప్టెంబరు 10 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబరు 17న ఘనంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం వనపర్తిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం, చేసిన త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందని తెలిపారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబరు 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందన్నారు. సెప్టెంబరు 17 తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి, అమరవీరుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. జిల్లాలో నిర్వహించే విమోచన దినోత్సవ కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు.

**నెలరోజుల పాటు సేవా కార్యక్రమాలు**

సెప్టెంబరు 17న విశ్వకర్మ జయంతి, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం కూడా ఉండటంతో నెలరోజుల పాటు 'సేవా సంకల్ప అభియాన్' నిర్వహించనున్నట్లు వీరేందర్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం పార్టీ కార్యకర్తలకే పరిమితం కాకుండా ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. పాఠశాలల్లో 'వికసిత భారత్' అంశంపై చిత్రలేఖనం, వ్యాసరచన, చర్చా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ భవిష్యత్తు, యువత పాత్రపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేలా కార్యక్రమాలు ఉంటాయన్నారు.

**ూ×= నోటీసులను నిర్లక్ష్యం చేయొద్దు**

ప్రస్తుతం కొనసాగుతున్న ూ×= ప్రక్రియలో నోటీసులు అందుకున్న ఓటర్లు వాటిని నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో సంబంధిత అధికారులను సంప్రదించి స్పందించాలని వీరేందర్‌గౌడ్ సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని, నోటీసుల వివరాలను పరిశీలించి అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ వనపర్తి జిల్లా ఇన్‌చార్జి బొక్క బాల్రెడ్డి, జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సబిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతూరి బుడ్డన్న, రామన్నగారి వెంకటేశ్వర్లు రెడ్డి, మెంటంపల్లి పురుషోత్తంరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుజ్ఞరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్‌గౌడ్, కల్పన, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరుడి స్వర్ణోత్సవ వేడుకలకు చినజీయర్ స్వామి!

- మార్చి 10, 11, 12 తేదీల్లో వనపర్తికి రాక
- ఆలయ ధర్మకర్త, ఎమ్మెల్యే ఆహ్వానం.. సానుకూలంగా స్పందించిన స్వామీజీ

**వనపర్తి, సెప్టెంబరు 10 (ప్రజాజ్యోతి):**

వనపర్తి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ స్వర్ణోత్సవ వేడుకలకు త్రిదండి చినజీయర్ స్వామి హాజరుకానున్నారు. ఆలయ నిర్మాణం పూర్తయి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా వచ్చే ఏడాది మార్చి 10, 11, 12 తేదీల్లో నిర్వహించనున్న స్వర్ణోత్సవ మహోత్సవాలకు హాజరుకావాలని ఆలయ ధర్మకర్త రఘునాథాచార్యులు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కలిసి చినజీయర్ స్వామిని ఆహ్వానించారు. ఆహ్వానాన్ని స్వీకరించిన స్వామీజీ సానుకూలంగా స్పందించి, ఆయా తేదీల్లో వనపర్తికి విచ్చేస్తానని హామీ ఇచ్చారు. ఐదు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆలయ ఆధ్యాత్మిక ప్రస్థానానికి గుర్తుగా స్వర్ణోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. భక్తిశ్రద్ధలతో పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తన సతీమణి శారదారెడ్డి, కుమారుడు నవనీత్‌రెడ్డితో కలిసి చినజీయర్ స్వామికి ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్‌గౌడ్, మార్కెట్ యార్డు మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఎస్ఎల్ఎన్ రమేష్, తిరుమల మహేష్, వికాస తరంగిణి సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకుల తయారీపై అవగాహన

**గద్వాల ప్రజా జ్యోతి సెప్టెంబర్ 10:**

గద్వాల మహారాణి ఆదిలక్ష్మీదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణహిత మట్టి వినాయకుల తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాష మాట్లాడుతూ, రసాయన రంగులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారయ్యే విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమవుతున్నాయని,ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఎకో క్లబ్ కన్వీనర్ డా. సామల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన,సృజనాత్మకత పెంపొందించడమే కార్యక్రమం లక్ష్యమన్నారు. సుమారు 60--70 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ ఆకృతుల్లో మట్టి వినాయకులను తయారు చేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ డా.రాధిక, అధ్యాపకులు డా. హరినాథ్,డా.గణేష్, డా.వెంకటేశ్వరమ్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.







# పోలీసు ఉద్యోగాలకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ

- SI, కానిస్టేబుల్ అభ్యర్థులకు అవకాశం.. 17 వరకు దరఖాస్తులు
- 20న రాష్ట్రవ్యాప్తంగా అర్హత పరీక్ష.. ఉమ్మడి పాలమూరు జిల్లాలో నాలుగు కేంద్రాలు



**వనపర్తి, సెప్టెంబరు 10 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో సబ్–ఇన్‌స్పెక్టర్ (ా×), కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ అందించనుంది. పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గ్రీన్‌ల్యాండ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్, రాంకీ ఫౌండేషన్ అధ్యక్షుడు ముప్వ రామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 17 వరకు దరఖాస్తులుశిక్షణకు అర్హత ఉన్న అభ్యర్థులు సెప్టెంబర్ 17వ తేదీ రాత్రి 9 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వాట్సాప్ ఛానల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ యాప్‌లలో అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్ లేదా లింక్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలి. 20న అర్హత పరీక్షఅభ్యర్థుల ఎంపిక కోసం సెప్టెంబర్ 20న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 పరీక్షా కేంద్రాల్లో అర్హత పరీక్ష నిర్వహించనున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్, వనపర్తిలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. 100 మందికి శిక్షణఅర్హత పరీక్షలో మెరిట్ ఆధారంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన 100 మంది అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి శంషాబాద్‌లోని పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ క్యాంపస్‌లో ఉచిత భోజనం, వసతితో కూడిన రెసిడెన్షియల్ శిక్షణతో పాటు డ్రస్సులు కూడా ఉచితంగా అందించనున్నారు. సెప్టెంబర్ 22న పరీక్ష ఫలితాలను వెల్లడించనుండగా.. ఎంపికైన అభ్యర్థులు సెప్టెంబర్ 25న క్యాంపస్‌లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. మెయిన్స్ వరకు శిక్షణతెలంగాణ ప్రభుత్వం నిర్వహించే పోలీసు నియామక ప్రక్రియలో మెయిన్ పరీక్ష వరకు శిక్షణ నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# అర్హత లేని వైద్యుల క్లినిక్‌లపై కొరడా

## మహమ్మదాబాద్‌లో ఏడు క్లినిక్‌లు మూసివేత.. యాంటీబయాటిక్ ఇంజక్షన్లు, సెలైన్‌ల వినియోగంపై ఆగ్రహం

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

వైద్య విద్యార్హతలు లేకుండానే వైద్యం చేస్తున్న వారిపై జిల్లా వైద్యారోగ్య శాఖ కొరడా ఝుళిపించింది. మహమ్మదాబాద్‌లో అర్హత లేని వ్యక్తులు నిర్వహిస్తున్న క్లినిక్‌లపై జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఏడు క్లినిక్‌లను మూసివేశారు. అర్హతకు మించి వైద్య సేవలు అందిస్తున్నారన్న సమాచారంతో గ్రామంలోని పలు వైద్య కేంద్రాలను అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యార్హతలు లేని వ్యక్తులు రోగులకు చికిత్స చేయడంతో పాటు యాంటీబయాటిక్ ఇంజక్షన్లు ఇవ్వడం, ఆవిరి చికిత్స పరికరాలను వినియోగించడం గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అంతేకాకుండా ఉపయోగించిన ఇంజక్షన్ సీసాలు, వైద్య వ్యర్థాలను మూతలు లేని ప్లాస్టిక్ తొట్టెలు, ఖాళీ అట్టపెట్టెల్లో నిల్వ చేసినట్లు తనిఖీల్లో గుర్తించారు. ఇది ప్రజారోగ్యానికి, పర్యావరణానికి ప్రమాదకరమని అధికారులు హెచ్చరించారు. ఇతర వైద్య విధానాల పేరుతో ఆలోపతి వైద్యం కొంతమంది హోమియోపతి, యునాని వైద్య విద్యను అభ్యసించి, ఆలోపతి విధానంలో చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అర్హత లేని వ్యక్తులు ఇలాంటి వైద్య విధానాలను అనుసరించడం వల్ల మందుల ప్రభావం, రోగుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని డా. శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రథమ చికిత్సకే పరిమితం కావాలి ప్రథమ చికిత్స కేంద్రాలు తమ పరిధిలోని ప్రథమ చికిత్స సేవలకే పరిమితం కావాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇంజక్షన్లు, శిరస్రావ ద్రవాలు, స్టెరాయిడ్ ఇంజక్షన్లు వంటి చికిత్సలను అనుమతి లేకుండా నిర్వహించరాదని ఆదేశించారు. వైద్య సేవలకు నమోదు కలిగిన కేంద్రాలు సైతం వైద్య వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించే సంస్థలకు అప్పగించాలని సూచించారు. వైద్య వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడవేయడం నిబంధనలకు విరుద్ధమని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే అర్హత



లేని వైద్యులపై తనిఖీలు, చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎయిడ్స్, కుష్ఠ వ్యాధుల నియంత్రణ అధికారి డా. రాజు, కార్యక్రమ అధికారి డా. శివకాంత్, ఆరోగ్య విద్యావేత్త హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## - రైతులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

వానాకాలం (ఖరీఫ్) సీజన్‌లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం సేకరణ చేపట్టాలని సూచించారు. 2026--27 ఖరీఫ్ ధాన్యం సేకరణపై గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం జిల్లాలో ఈ సీజన్‌లో 4.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కానుండగా, అందులో సుమారు 1.80 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అక్టోబర్ 1 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాల్సి ఉండటంతో, సెప్టెంబర్ 30లోగా జిల్లాలో ఏర్పాటు చేయనున్న 163 కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం రవాణాకు అవసరమైన లారీలు, హమాలీలు, తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు.

**గోదాముల కొరత లేకుండా ముందస్తు చర్యలు:**

కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన స్టోరేజీ స్థలాలను ముందుగానే గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న పరిశ్రమలు, ఫ్యాక్టరీలు, షెడ్లు, ప్రైవేటు గోదాములను గుర్తించి నిల్వకు అనువుగా ఉన్న వాటిని పరిశీలించాలని సూచించారు. ఇందుకోసం పౌరసరఫరాల శాఖ, పరిశ్రమల శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టాలని తెలిపారు. మండల, గ్రామ స్థాయిలో వినియోగంలో లేని ఫ్యాక్టరీలు, షెడ్లు, గోదాముల వివరాలను సేకరించేందుకు పంచాయతీ కార్యదర్శులకు తక్షణమే లేఖలు పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ధాన్యం రవాణాకు జీపీఎస్ ట్రాకింగ్:**

గత సీజన్‌తో పోలిస్తే ఈసారి ధాన్యం రవాణా వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. దీనివల్ల ధాన్యం రవాణాను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించే అవకాశం ఉంటుందన్నారు. అలాగే ప్రభుత్వం గుర్తించిన ఏడు రకాల సన్నధాన్యం రకాలపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించిన నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ శాఖ ఏఈఓలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కనీస మౌలిక సదుపాయాలు ఉన్న, ఎల్-3 కేటగిరీకి అర్హత కలిగిన కొనుగోలు కేంద్రాలకు మాత్రమే ఓపీఎంఎస్ అనుసంధానం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**వరద ముప్పు ఉన్న 18 కేంద్రాల మార్పు:**



నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ జిల్లాలోని 18 కొనుగోలు కేంద్రాలను వరద ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన నేపథ్యంలో, ఆయా కేంద్రాలను సురక్షితమైన ప్రదేశాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సిబ్బందికి ముందస్తుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

**కనీస మద్దతు ధర:**

2026--27 ఖరీఫ్ సీజన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం గ్రేడ్-ఏ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,461, కామన్ వెరైటీకి రూ.2,441 చెల్లించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 17 లక్షల గన్నీ సంచులు అందుబాటులో ఉన్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు. ధాన్యం సేకరణలో చిన్నపాటి పొరపాటుకు కూడా అవకాశం ఇవ్వకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలను ముందుగానే తనిఖీ చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. హైవేలపై ఉన్న వే-బ్రిడ్జిలను కూడా తనిఖీ చేయాలని తూనికలు, కొలతల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రవి నాయక్, డీఎస్ఓ గంప శ్రీనివాస్, డీఆర్డీఓ నర్సింహులు, పరిశ్రమల శాఖ జీఎం శ్రీలక్ష్మి, డీసీఓ కృష్ణ, మార్కెటింగ్ అధికారి బాలమణి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, లీగల్ మెట్రాలజీ అధికారి రవీందర్‌తో పాటు స్టేట్ వేర్‌హౌసింగ్, సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ మేనేజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

కక్షిదారులు, బాధితులు తమ కేసులను త్వరితగతిన పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత సూచించారు. ఈ నెల 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోదగిన కేసులను పరిష్కరించుకోవాలని ఆమె కోరారు. గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్‌లో జిల్లా న్యాయ సేవా సమితి కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇందిరతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో జాతీయ లోక్ అదాలత్ ఏర్పాట్లను ఆమె వివరించారు. ఈ ఏడాదిలో నిర్వహిస్తున్న మూడో జాతీయ లోక్ అదాలత్ కోసం మహబూబ్‌నగర్ జిల్లా కోర్టుతో పాటు దేవరకద్ర, జడ్చర్ల కోర్టుల్లో మొత్తం ఏడు బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుమారు 4,000 కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించేందుకు గుర్తించగా, ఇప్పటికే 200 కేసులు పరిష్కారమైనట్లు వెల్లడించారు.

**పలు రకాల కేసులకు పరిష్కారం:**

జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోదగిన సివిల్, క్రిమినల్ కేసులతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్, చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు, ఇన్సూరెన్స్, బ్యాంకులకు సంబంధించిన ప్రీ–లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవచ్చని న్యాయమూర్తి తెలిపారు. "రాజీ మార్గమే రాజ్య మార్గం" అనే స్ఫూర్తితో శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు లోక్ అదాలత్ కొనసాగుతుందని చెప్పారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకున్న వారికి చెల్లించిన కోర్టు ఫీజు తిరిగి చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు.

**వెట్టి చాకిరి నుంచి 12 మంది గిరిజనులకు విముక్తి**



జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మరో ముఖ్యమైన అంశాన్ని కూడా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెల్లడించారు. ఆది భూమి చారిటబుల్ ట్రస్ట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి వనపర్తి జిల్లాకు చెందిన 12 మంది గిరిజనులు వెట్టి చాకిరి చేస్తున్న పరిస్థితి నుంచి రక్షించినట్లు తెలిపారు. వారికి అవసరమైన న్యాయ సహాయం, తదుపరి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. కేసులను ఏళ్ల తరబడి కొనసాగించకుండా, ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుకునే అవకాశాన్ని జాతీయ లోక్ అదాలత్ కల్పిస్తుందని, దీనిని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి ప్రేమలత కోరారు.

# ఓటరు జాబితా సవరణలో పారదర్శకతే కీలకం

## - ఎస్ఐఆర్ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలి : కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**




ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో స్థానం కల్పించడంతో పాటు అనర్హులు, మరణించిన వ్యక్తులు, డూప్లికేట్ పేర్లను నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాల స్థితిగతులను వివరించడంతో పాటు, గత సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై అధికారులు తీసుకున్న చర్యలను వెల్లడించారు.

**గడువుల్లోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు:**

ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ) వారీగా ఏఈఆర్ఓల వద్ద విచారణలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్‌లో మార్పులు చేసినందున సవరించిన గడువులకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలు ప్రక్రియ అక్టోబర్ 7, 2026 వరకు, వాటి పరిష్కార ప్రక్రియ నవంబర్ 5 వరకు కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను నవంబర్ 9, 2026న ప్రచురించనున్నట్లు వెల్లడించారు. సవరించిన షెడ్యూల్‌పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**అర్హుడి ఓటు తొలగిపోకూడదు:**

అర్హత కలిగిన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పించడంతో పాటు అనర్హులు, మరణించిన వారు, డూప్లికేట్ పేర్లను నిబంధనల ప్రకారం పరిశీలించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హుడైన ఓటరు పేరు అనవసరంగా జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీలు కూడా ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులోగా సంబంధిత ఫారాల ద్వారా సమర్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి అర్హులైన ప్రతి వ్యక్తికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**12, 13న ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు:**

పట్టణ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ పనులను వేగవంతం చేసేందుకు మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విచారణలకు నియమించిన ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఇతర సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎక్కడైనా సమస్యలు, ఓటర్లకు ఇబ్బందులు లేదా అనవసరంగా క్లెయిమ్‌లు తిరస్కరించిన ఘటనలు ఉంటే పోలింగ్ స్టేషన్ వారీగా తమ దృష్టికి తీసుకురావాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. అలాంటి అంశాలను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమాల్లో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కూడా పాల్గొనేలా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డీఆర్ఓ ఎ.నిర్మల, ఎన్నికల తహసీల్దార్ రెడ్యా నాయక్, డిప్యూటీ తహసీల్దార్ జాఫర్, మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సిరాం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ..

## భద్రతా ఏర్పాట్లపై ఆరా

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాల భద్రత, సంరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోదామును గురువారం కలెక్టర్ ఖుష్బూ గుప్తా రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించే త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదాములను పరిశీలించి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి పంపుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గోదాములో ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాల భద్రతకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు, హాజరు పట్టిక (లాగ్‌బుక్)ను తనిఖీ చేశారు. ఈవీఎం, వీవీప్యాట్ గదుల భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, సీసీటీవీ కెమెరాల రికార్డింగ్ తీరును కూడా తనిఖీ చేశారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పటిష్టమైన నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో డీఆర్ఓ ఏ.నిర్మల, బీజేపీ ప్రతినిధి పి.రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రతినిధి ఎం.సాయిబాబా, సీపీఐ(ఎం) ప్రతినిధి ఎన్.కురుమూర్తి, టీడీపీ ప్రతినిధి ఎం.మురళి, వైఎస్సార్‌సీపీ ప్రతినిధి బి.డి.శామ్యూల్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తిదాయకం

- తెలంగాణ సాయుధ పోరాట యోధురాలికి ఘన నివాళులు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో ఉద్యమించి, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన చాకలి ఐలమ్మ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ఉన్న ఆమె విగ్రహానికి ఎంపీ డీకే అరుణ, కలెక్టర్ ఖుష్బూ గుప్తా, నగర మేయర్ జి.మమత, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా మధుసూదన్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. సామాజిక వివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా ఆమె చూపిన తెగువ, పేదలు మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అన్యాయాన్ని ఎదిరించి, హక్కుల కోసం పోరాడిన ఐలమ్మ జీవితం సమాజానికి ఎప్పటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను భావితరాలకు చేరేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ఐలమ్మ సాగించిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రజక సంఘం నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు పాలమూరు జూనియర్స్

- ఉత్తమ ప్రతిభతో జిల్లాకు పేరు తీసుకురావాలి : ఆనంద్‌కుమార్ గౌడ్

**మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

13వ రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో పాల్గొనేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా యోగా జూనియర్స్ గురువారం బయలుదేరి వెళ్లారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ ప్రతిభను చాటేందుకు క్రీడాకారులు ఉత్సాహంగా పయనమయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా యోగా సంఘం గౌరవ అధ్యక్షులు ఆనంద్‌కుమార్ గౌడ్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



క్రమశిక్షణ, పట్టుదలతో పోటీల్లో రాణించాలని సూచించారు. యోగా క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించేందుకు యోగా సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా సంఘం కార్యనిర్వాహక చైర్మన్ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చంద్రశేఖర్, విశ్రాంత అధ్యాపకులు పాండురంగం, యోగా సంఘం సభ్యులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం బలిగొన్న యువకుడు

# రెండు బైక్‌లు ఢీ.. శివశంకర్ మృతి

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్:**



మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 19 ఏళ్ల యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం గ్రామానికి చెందిన వెలుగొండ హనుమంత్ కుమారుడు వెలుగొండ శివశంకర్ (19) కిరాణా సామగ్రి తీసుకురావడానికి తన ద్విచక్ర వాహనం (టీఎస్32జు0695)పై కొర్లకుంట రోడ్డు వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో బొల్లారం గ్రామంలో ఈసం విచ్చయ్య గౌడ్ ఇంటి సమీపంలోకి చేరుకోగా.. కొర్లకుంట వైపు నుంచి వస్తున్న మరో ద్విచక్ర వాహనం (టీఎస్08ఎ1247)ను బొల్లారం గ్రామానికి చెందిన కావలి కృష్ణప్రసాద్ తన వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి శివశంకర్ ప్రయాణిస్తున్న బైక్‌ను ఎదురుగా ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో శివశంకర్ రోడ్డుపై పడిపోవడంతో తల, ముఖం, ఛాతీ భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జె. నరేష్ తెలిపారు. ప్రమాదానికి అతివేగం, అజాగ్రత్తే కారణమని పోలీసులు ప్రాథమికంగా పేర్కొన్నారు.



# భూత్పూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## - మంటల్లో చిక్కుకుని ఒకరు మృతి.. భారీగా మేకలు మృతి

## - ఘటనాస్థలిని పరిశీలించిన ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

భూత్పూర్ సమీపంలో జాతీయ రహదారి– 44పై గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కేబీఎన్ ఫంక్షన్ హాల్ సమీపంలో మేకల లోడ్‌తో వెళ్తున్న వాహనం అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న సూచిక బోర్డును ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా, పెద్ద సంఖ్యలో మేకలు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వాహనం ఢీకొన్న ధాటికి సూచిక బోర్డు రహదారికి అడ్డంగా పడిపోయింది. అదే సమయంలో వాహనం ఇంధన ట్యాంక్ దెబ్బతినడంతో మంటలు చెలరేగాయి. వాహనం క్యాబిన్‌లో డ్రైవర్‌తో పాటు మరో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక పోలీసులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో ఇద్దరు వ్యక్తులు సురక్షితంగా బయటపడినట్లు పోలీసులు తెలిపారు. మేకలను తరలిస్తున్న వాహనంలో ఉన్న మరో వ్యక్తి ప్రమాద సమయంలో మేకల కింద చిక్కుకుపోయి బయటకు రాలేక మంటల్లో మృతి చెందినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ ప్రమాదంలో వాహనంలోని పెద్ద సంఖ్యలో మేకలు కూడా మృతి చెందాయి. సమాచారం అందుకున్న వెంటనే భూత్పూర్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టారు. మంటలను అదుపులోకి తీసుకువచ్చి, రహదారికి అడ్డంగా పడిన సూచిక బోర్డును తొలగించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి జాతీయ రహదారి–44 పై వాహనాల రాకపోకలను త్వరితగతిన పునరుద్ధరించారు.ప్రమాద సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఘటనాస్థలిని పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, పోలీసుల సహాయక చర్యలను ఆమె సమీక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని, ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఘటనాస్థలిలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్ సీఐ రామకృష్ణ, టూ టౌన్ సీఐ ఇజాజ్‌ఉద్దీన్, భూత్పూర్ ఎస్‌ఐ నాగన్న, మూసాపేట ఎస్‌ఐ వేణు, అగ్నిమాపక సిబ్బంది, స్థానిక పోలీసులు పాల్గొని సహాయక చర్యలు చేపట్టారు.



# ప్రపంచ రోలర్ స్కేటింగ్ పోటీలకు పాలమూరు బిడ్డ

## - “ప్రపంచ వేదికపై పాలమూరు పతాకం.. భరత్ చంద్రకు కలెక్టర్ చేయూత”

## - భరత్ చంద్రకు కలెక్టర్ రూ.2.52 లక్షల ఆర్థిక సాయం

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

అంతర్జాతీయ స్థాయిలో దేశం తరపున ప్రాతినిధ్యం వహించనున్న పాలమూరు క్రీడాకారుడు కోడుగంటి భరత్ చంద్రకు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అండగా నిలిచారు. ప్రపంచ రోలర్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైన భరత్ చంద్రకు జిల్లా కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) నిధుల నుంచి రూ. 2,52,250 ఆర్థిక సహాయం అందించారు. పరాగ్వే దేశంలోని అసున్సియోన్‌లో అక్టోబర్ 2 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రపంచ రోలర్ స్కేటింగ్ పోటీలకు రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎంపిక చేసిన భారత జట్టులో తెలంగాణ నుంచి భరత్ చంద్రకు చోటు దక్కింది.అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు సుమారు రూ. 5,05,000 ఖర్చవుతుందని, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆ మొత్తాన్ని భరించడం తనకు సాధ్యం కాదని భరత్ చంద్ర కలెక్టర్‌ను కలిసి సహాయం కోరారు. విషయాన్ని పరిశీలించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా.. మొత్తం ఖర్చులో 50 శాతం మేర సి ఎస్ ఆర్ నిధుల నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో భరత్ చంద్రకు రూ. 2,52,250 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. భరత్ చంద్ర ప్రపంచ రోలర్ స్కేటింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలవాలని, దేశం, రాష్ట్రం, మహబూబ్‌నగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ ఏ.నిర్మల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నర్వలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం

**నర్వ, సెప్టెంబరు 10 ప్రజా జ్యోతి**

తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని నర్వ మండల కేంద్రంలో గురువారం రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్వలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రజక సంఘం నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కులసంఘాల నాయకులు పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, నాయకులు వీర వనిత చాకలి ఐలమ్మ సేవలను స్మరించుకున్నారు. రజక సంఘం మండల అధ్యక్షుడు రవి మాట్లాడుతూ పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె ధైర్యసాహసాలు, పోరాట పటిమను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్వ గ్రామ సర్పంచ్ హన్మంత్‌రెడ్డి, ఉపసర్పంచ్ అజయ్, రజక సంఘం పెద్దలు జగన్నాథం, బాబు, బొజ్జన్న, బుచ్చన్న, బోల్‌బండ శివకుమార్, వివిధ పార్టీల నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, కుర్మారెడ్డి, అయ్యాలప్ప, సుధీర్, నర్సింహా వివిధ కులసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# డ్రోన్‌తో ఆచూకీ.. అడవిలో తప్పిపోయిన వ్యక్తిని గుర్తించిన మహబూబ్‌నగర్ పోలీసులు - ప్రత్యేక బృందాల సమన్వయంతో రెస్క్యూ ఆపరేషన్

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

దట్టమైన అటవీ ప్రాంతంలో తప్పిపోయి, కొండ చరియల మధ్య చిక్కుకుపోయిన వ్యక్తిని డ్రోన్ కెమెరాల సహాయంతో గుర్తించి మహబూబ్‌నగర్ పోలీసులు సురక్షితంగా రక్షించారు. రెండు రోజుల పాటు ఆచూకీ లేకుండా పోయిన వ్యక్తిని ఎట్టకేలకు క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. కోయిలకొండ మండలం ఆచార్యపూర్ గ్రామానికి చెందిన జాజలి కృష్ణయ్య ఈ నెల 8న ఉదయం సుమారు 9 గంటల సమయంలో మేకలను మేపేందుకు గ్రామ శివారులోని అటవీ ప్రాంతానికి వెళ్లాడు. అయితే తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించారు. ఆచూకీ లభించకపోవడంతో కృష్ణయ్య తల్లి జాజలి మంగమ్మ ఫిర్యాదు మేరకు 9వ తేదీ రాత్రి సుమారు 9.30 గంటలకు కోయిలకొండ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు.విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ దరావత్ జానకి వెంటనే స్పందించి, తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ కోసం అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించి విస్తృతంగా గాలింపు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక పోలీసు బృందాలు, ఏఆర్ స్పెషల్ పార్టీ సిబ్బంది రంగంలోకి దిగారు. దట్టమైన అటవీ ప్రాంతం, కొండలు, లోయలు, చేరుకోవడం కష్టమైన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా గాలింపు చేపట్టారు.ఈ క్రమంలో కృష్ణయ్య మేకలను మేపుతూ ఓ పెద్ద కొండపైకి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి కొండ చరియల మధ్య లోయ ప్రాంతంలో చిక్కుకున్నట్లు డ్రోన్ కెమెరాల ద్వారా పోలీసులు గుర్తించారు. వెంటనే ప్రత్యేక బృందాలు ఆ ప్రాంతానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టి కృష్ణయ్యను సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయి. రెండు రోజుల పాటు కొండ చరియల మధ్య చిక్కుకున్న కృష్ణయ్య తన వెంట తీసుకెళ్లిన నీటిని తాగుతూ అక్కడే ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. డ్రోన్ కెమెరాల ద్వారా సమయానికి ఆచూకీ గుర్తించడంతో అతడిని సురక్షితంగా రక్షించగలిగారు.

**సిబ్బందికి ఎస్పీ అభినందనలు:**

రెస్క్యూ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రత్యేక పోలీసు



బృందాలు, ఏఆర్ స్పెషల్ పార్టీ సిబ్బంది, డ్రోన్ ఆపరేటర్లను ఎస్పీ డి.జానకి ఐపీఎస్ అభినందించారు. ఆపదలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడేందుకు సమన్వయంతో, నిరంతరం శ్రమించిన సిబ్బంది సేవలను ప్రశంసించారు. తమ కుటుంబ సభ్యుడి ఆచూకీని గుర్తించి సురక్షితంగా అప్పగించిన జిల్లా ఎస్పీ, పోలీసు బృందాలకు కృష్ణయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు."ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరి ఆచూకీ కోసం చివరి వరకు శ్రమిస్తూ, ప్రజల ప్రాణ రక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తారు" అని ఎస్పీ పేర్కొన్నారు.

# ఇందిరమ్మ పథకం.. పేదల సొంతింటి కల సాకారం..

**మాగనూరు,సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి)**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం అందించిన గృహ నిర్మాణ ప్రయోజనంతో మాగనూరు మండల కేంద్రానికి చెందిన బ్యాగరి చిన్న అంజప్ప తన సొంతింటి కలను సాకారం చేసుకున్నారు. ప్రభుత్వం అందించిన పథకం అండతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న ఆయన నూతన గృహంలోకి ప్రవేశించారు.కాంగ్రెస్ మాగనూరు మండల అధ్యక్షుడు శివరాం రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో లబ్ధిదారుడిని అభినందించారు. పేద కుటుంబాలకు సొంతింటి భరోసా కల్పించడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలకంగా నిలుస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్, సీనియర్ నాయకులు ముష్టి లక్ష్మయ్య, వాకిటి శ్రీనివాసులు, ఉజ్జలి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.





# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

## భూమి.. భుక్తి.. వెట్టి విముక్తి కోసం ఆమె పోరాటం చిరస్మరణీయం

**వీపనగండ్ల, ప్రజా జ్యోతి రిపోర్టర్**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని ఉద్యమాలు నిర్మిస్తామని సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కామ్రేడ్ నరసింహ భవన్‌లో సీపీఎం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాటి దొరల గడీలపై తిరుగుబాటు చేసిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజలను సమీకరించి నిజాం ప్రభుత్వం, దొరల దోపిడీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి ప్రజా సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పేదలు, రైతులు, కార్మికులు, సామాన్య ప్రజల హక్కుల కోసం ఐక్య ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాలదిన్నె సర్పంచ్ దొడ్ల కవిత, గ్రామ శాఖ కార్యదర్శులు జక్కుల ఆశన్న, నక్క ఈశ్వర్, నాయకులు మధుగని రామకృష్ణ, జెట్టి నవీన్, శరత్, మిద్దె , శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమ పనులను వేగవంతం చేయాలి

## - పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

జిల్లాలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టీసీలు, హౌసింగ్ ఏఈలతో వెబెక్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో ఆయన వివిధ కార్యక్రమాల పురోగతిని మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఫార్మ్ పాండ్స్, సోక్‌పిట్స్, లేబర్ రిపోర్ట్, ఇందిరమ్మ ఇళ్లు, వి.జి.బి. రామ్‌జీ, చేయూత పింఛన్లు, వనమహోత్సవం, ఇందిరమ్మ మహిళా సాధికారత కార్యక్రమం, రేవంత్ అన్న కా సహారా, మైనారిటీ యువత సాధికారత కోసం ఈ–స్కూటర్ల పంపిణీ తదితర పథకాల అమలు తీరును పరిశీలించారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగంగా పూర్తి చేసి, నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో అందేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. కార్యక్రమాల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీసీఈఓ, డీపీఓ వెంకట్‌రెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, గృహనిర్మాణ శాఖ పీడీ ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# చదివే మనిషికి నిజమైన ఆస్తి

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

.క్రింది స్థాయి అట్టడుగు వర్గం నుండి సమాజంలో పైకి రావాలి అంటే చదువు వల్లనే అని మిత్రులు అంతా అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన ఉడుత నరేష్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టా పొంది పీహెచ్డీ సాధించడం ఒక గొప్ప వరం అని పిహెచ్డి పట్టా పొందిన నరేష్ అన్నారు వీపనగండ్ల మండల కేంద్రంలో ఇటీవల డాక్టరేట్ పట్టా పొందిన నరేష్ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ఉస్మానియా యూనివర్సిటీ నుండి పట్టా పొందిన సందర్భంగా 2006.2007 బ్యాచ్ కి చెందినటువంటి తమ తోటి స్నేహితు లు గురువారం నాడు ఆయనకు సన్మానించారు ఈ సందర్భంగా తోటి మిత్రునితో వారు కలిసి గత అనుభవాలను నెమరు వేసుకుంటూ ఎంత పేదవాడు అయినా చదువు ఉంటేనే సమాజంలో గౌరవం ఉంటుందని దానికోసం మనమంతా కృషి చేయవలసినటువంటి అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో పోలీసు ఉద్యోగి అయిన మధుగని రామకృష్ణ రాము బుసిరెడ్డిపల్లి రాకేష్ నాయుడు సహదేవుడు గంగూలీ తదితరులు పాల్గొన్నారు





# పరిశోధన, ఆవిష్కరణలతోనే భవిష్యత్ అవకాశాలు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ధర్మాపూర్‌లోని జయప్రకాశ్ నారాయణ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏఐసీటీఈ, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ సెల్ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన సమావేశం గురువారం నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకుల్లో పరిశోధన, ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తల అభివృద్ధిపై అవగాహన పెంపొందించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. ఈ సమావేశానికి ఏఐసీటీఈ సౌత్ సెంట్రల్ రీజియన్ మేనేజర్--ఐపీఆర్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ డా. భీమా లింగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కీలక ప్రసంగం చేశారు. ఉన్నత విద్యా సంస్థలు, విద్యార్థులు, అధ్యాపకులకు అందుబాటులో ఉన్న ఏఐసీటీఈ పథకాలు, అవకాశాలను వివరించారు. ముఖ్యంగా పరిశోధన, సాంకేతిక అభివృద్ధి, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, పారిశ్రామికవేత్తల అభివృద్ధికి ఏఐసీటీఈ అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు అందుబాటులో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ఆవిష్కరణలకు సంబంధించిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని డా. భీమా లింగారెడ్డి సూచించారు. ఉన్నత విద్యా సంస్థల్లో పరిశోధన, ఆవిష్కరణల వాతావరణాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. జేపీఎన్ సి ఇ చైర్మన్ కె.ఎస్. రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకుని, వాటిని సమాజానికి, పరిశ్రమలకు ఉపయోగపడే ఆచరణాత్మక పరిష్కారాలుగా మార్చాలని సూచించారు. పరిశోధన, ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తల అభివృద్ధి కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కృష్ణమూర్తి మాట్లాడుతూ అధ్యాపకులు, విద్యార్థుల భాగస్వామ్యంతో కళాశాలలో పరిశోధన, ఆవిష్కరణల సంస్కృతిని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ క్యూఏ సి కోఆర్డినేటర్ డా. పి. రవీందర్ కుమార్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఏఐ సి టీఈ ఐ ఐ సి కార్యక్రమాలు, పథకాలు, అవకాశాలపై అవగాహన కల్పించడంలో సమావేశం ఉపయోగకరంగా నిలిచింది






# వినాయక ఉత్సవాల్లో అప్రమత్తంగా ఉండాలి

## - పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి.. జిల్లా ఎస్పీ జానకి

మొదటిపేజీ తరువాయి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

వినాయక చవితి ఉత్సవాలు, మండపాలు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి అధికారులను ఆదేశించారు. ఉత్సవాల సమయంలో పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసుల పురోగతిని సమీక్షించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతగా తీసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని, చట్టపరమైన చర్యలను సకాలంలో పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చూడాలని ఆదేశించారు.

**సీసీటీఎన్ఎస్‌లో రికార్డులు అప్‌డేట్ చేయాలి :**

కేసులకు సంబంధించిన వివరాలు, రికార్డులను సీసీటీఎన్ఎస్‌లో నిర్ణీత గడువులోగా నమోదు చేసి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఎస్పీ సూచించారు. రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

**మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి:**

మాదకద్రవ్యాల నిర్మూలనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్‌డీపీఎస్ చట్టం కింద డ్రగ్స్ విక్రయం, రవాణా, నిల్వ, వినియోగానికి పాల్పడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని సూచించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణకు కార్యాచరణ:**

జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ తెలిపారు. ప్రాపర్టీ నేరాలు, దొంగతనాలు తదితర కేసుల్లో నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్టు చేసి దర్యాప్తును పూర్తి చేయాలని ఆదేశించారు.

**మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం:**

మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి పోలీసు అధికారి తమ పరిధిలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గ్రామాలు, మండలాలు, పట్టణాల్లోని ప్రధాన వీధులు, కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్గాల సహకారం తీసుకోవాలని ఆదేశించారు.

**ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి:**

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను సానుభూతితో విని చట్టబద్ధమైన పరిష్కారం అందించాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందిస్తూ పోలీసులపై విశ్వాసం మరింత పెరిగేలా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని






తెలిపారు. వినాయక ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, ఉత్సవాల భద్రతకు సంబంధించి సిబ్బందికి ముందుగానే స్పష్టమైన విధులు, సూచనలు ఇవ్వాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వర్టికల్ డీఎస్పీ బాలాజీ, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, రూరల్ సీఐ గాంధీనాయక్, జడ్చర్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌రెడ్డి, మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మొతిరాం, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రవిబాబు, జడ్చర్ల రూరల్ సీఐ మహేష్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ నర్సింలు, వివిధ పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, ఐటీ సెల్ సిబ్బంది, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# అబ్దుల్ హాది మృతి పట్ల ఏపీ మిథున్ రెడ్డి సంతాపం

## - కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి



**మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

మహబూబ్‌నగర్ జిల్లా ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ హాది మృతి పట్ల టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. హాది మృతి విషయం తెలిసిన వెంటనే ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజా జీవితంలో తనదైన సేవలతో గుర్తింపు పొందిన అబ్దుల్ హాది మృతి మహబూబ్‌నగర్ ప్రజలకు, ఆయన అభిమానులకు తీరని లోటని మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాద సమయంలో మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.అబ్దుల్ హాది ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.